## ఆకాశం నిర్మలంగా ఉంది.

వాతావరణం ప్రశాంతంగా ఉంది. ఉదయం తొమ్మిది గంటల వేళ. ఆవేళప్పుడు తుపాను రావచ్చునని ఊహించడం కష్టమే! నిజం. వచ్చింది తుపానే! ఎలా వచ్చింది? ఓ మనిషి రూపంలో వచ్చింది.

మాసిపోయిన నాలుగు మూళ్ళ పంచ, గోనె పట్టలా వున్న నీలిరంగు అరచొక్కా. పొట్టి వెంట్రుకల గుండ్రటి తల. కోపంతో కందగడ్డలా జేవురించిన ముఖం. అతడి పేరు కోదండం.




# మసి మరక

## మధురాంతకం రాజారాం

సెకండ్ బెల్ మోగి ప్రార్థన జరిగిన తర్వాత పిల్లల హాజరు గుర్తించి పాఠం చెప్పడం కోసం అప్పుడే పుస్తకం చేతికి తీసుకుంటున్నాను. బోను తలుపు తీయగానే పైకి దూకే తోడేలులా వచ్చిపడ్డాడు కోదండం. కాగిన నూనెలో వేగి ఉబ్బుతున్న మినపగారెలా మనిషి మనిషంతా కంపించిపోతున్నాడేమో. మాటలుకూడా తడబడుతున్నాయి. "ఏమండీ. హెడ్ మేష్టరుగారూ! చెప్పండి. ఊళ్ళో వుండమంటారా, లేకుంటే నెత్తిన బట్టేసుకుని మా బిడ్డ పాపల్తో మమ్మల్ని ఊళ్ళోనుంచి వెళ్ళిపొమ్మంటారా? మీ కిష్టం లేకపోతే చెప్పెయ్యండి...."

ప్రతిరోజూ దిన పత్రికలు చూచేవాణ్ణి. దొంగనోట్లు, బ్యాంకు దోపిడీలు, అమ్మాయిల్ని తీసుకెళ్ళి అమ్మేయడాలు. రైలు ప్రమాదాలు. నరబలులు మొదలైన వాటిని గురించి పుష్కలంగా చదివున్నాను. కానీ యిష్టమైన వాళ్ళని ఊళ్ళో వుండనిచ్చి, మిగిలిన వాళ్ళని వెళ్ళిపొమ్మనే అధికారం టీచర్ కుందని మాత్రం ఎరుగను.

"అసలేం జరిగింది కోదండం? నింపా



రిగా చెప్పనయ్యా బాబూ!" అన్నాను. నా ఎట్ట యెదుట బెంచీలపైన కూర్చున్న కుర్ర కుంకలు అత్యంత 'సస్పెన్సు' ఘట్టాన్ని చూస్తూ, ఊపిరి బిగబట్టుకున్న ప్రేక్షకులా, బొమ్మలకు మల్లే తయారైపోయి. కోదండం వైపు విభ్రాంతపడిపోయి చూస్తున్నాను.

"వద్దొద్దు, ఈ నిప్పులమీద నీళ్ళు చల్లే మాటలొద్దండీ మేష్టారూ, మా బిడ్డ లీమాత్రంగానైనా బ్రతికుండడం మీ కిష్టం లేదు. అదే మీ వుద్దేశం; అవునంతేనని చెప్పండి. నేను నోరు మూసుకుని వెళ్ళిపోతాను ..."

ఇదేం నవ్వులాటలాగా వుడిచిపెట్టుకపోయే వ్యవహారంలా కనిపించడంలేదు. అదమరిచి కూచుంటే నా గొంతుకకే ఉచ్చులా బిగుసుకుపోయే ట్టుంది. అందుకని వీలయినంతగా అప మత్తుడినై పోతూ "చూడు కోదండం! పొరబాటు చేయడమనేది మానవ సహజం. కాని జరిగిన పొరబాటేమిటో తెలిస్తే, అందుకు కారకులైనవాళ్ళని మందలించే అవకాశ ముంటుంది. అలాంటిదికమీదట జరగకుండా చూసే వీలుంటుంది" అన్నాను.

"చెయ్యి విరిగితే అతికిస్తారటయ్యా మీరు!" గద్దించాడు కోదండం.


నిస్సందేహంగా యిది శల్యవైద్యుల పని. టీచర్ల తరంగాదు.

"ఏడీ, ఎక్కడ వాడు!" అంటూ. ఒక్క విసురుతో బయటికి వెళ్ళిన కోదండం, అక్కడ గోడదాటున ఎక్కడో నక్కి నిల్చున్న ఓ తొమ్మిదేళ్ళ కుర్రాణ్ణి లోపలికి లాక్కొచ్చాడు. చిన్న నిక్కరు పైన, గుండీల్లేని పొట్టి చొక్కా ఒకటి వేసుకుని, చింపిరి తలతో, జిడ్డోడుతున్న ముఖంతో పుడుబోతు కాయలా కనిపిస్తున్న ఆ కుర్రాడు వాడి తల్లిదండ్రుల సంతానంలో చిట్టచివరివాడు. మొదటివాడేమో- యిదిగో నా మీద పిడుగులా విరుచుక పడిపోతున్న కోదండం,

ఉడుబోతుకాయ కుర్రాడు - వాడి పేరు చక్రి- ఒక చెయ్యి పైకెత్తి పట్టుకున్నాడు. ఆ చేతిలో చక్రాయుధం లేదు. అంతకంటే భయంకరంగా రెండు ప్రేళ్ళు కలిపి కట్టిన బాండేజీ ఒకటి కానవస్తోంది.

"ఏమిటిది! ఏమైంది?" అన్నాను కంగారుగా.

"ఏముంది? ప్రేళ్ళు సగందాకా తెగిపోయాయంతే! ఇంకా నయం; తల కాయ బొందిపడి వుండాల్సింది. చేతికడ్డంగా పెట్టుకున్నాడేమో, ప్రేళ్ళు మాత్రమే తెగాయి. వద్దుబాబూ, ఎందుకొచ్చిన చదువులు! ఊపి రుంటే ఉప్పమ్ముకుంటాం. ఎందుకైనా మంచిదని మీతో ఒక మాట చెప్పిపోదామని వచ్చాను."



మధురాంతకం రాజారాం

గిరుక్కున వెనుతిరిగి ద్వారం దాకా వెళ్ళినవాడు అక్కడ ఆగి మళ్ళీ నావైపు చూస్తూ అన్నాడు. కోదండం— "అయితే ఒకటి. ఈరోజు వాకయింది. రేపొద్దున యింకొకరికవుతుంది. ఇంత పని జరిగాక యింపూరుకునేదన్నిలేదు. దీని అంతేమిటో తేల్చుకోకుండా వదిలిపెట్టేదిస్లా లేదు. ఇప్పటికింత నేను చెప్పడం."

అల్టిమేటం జారీచేసిన మరుక్షణంలో కోదండం అక్కడలేడు!

తుపాను వచ్చింది. వెళ్ళింది. కానీ దాని తాలూకు భీభత్సమైన పరిణామం మటుకూ అంత తొందరగా మాసిపోయేట్టు కాదు. కోదండం వచ్చి వెళ్ళాడు సరే! ఇకమీదట అతడేం చేయబోతున్నాడన్న ప్రశ్న గురిపెట్టిన బాణంలా నన్ను భయపెడుతోంది. ఉద్యోగ రీత్యా ఈ వూరికి బదిలీ అయినప్పటినుంచి నేను కోదండాన్ని ఎరుగుదును. ఒకసారి నేను నోరుజారి "ఏమి టోయ్ కోదండం! ఈ మధ్య కనిపించడం లేదేం?" అన్నాను. "ఏముటండీ మేష్టారూ! అప్పటికీ మూళ్ళు బ్రతకలేక నే నక్కడికైనా పారిపోయి వుంటాననుకున్నారా?" అంటూ కస్సు మన్నాడు కోదండం. నాలుగేళ్ళ క్రితం జమాబందీ వివరాలు నమోదు చేయడంకోసం ఊళ్ళో యిల్లిల్లూ తిరగాల్సి వచ్చింది. సమయానికి కోదండం యింట్లోనే వున్నాడు. వ్రాసుకోండి సార్! మేమున్నది పదకొండు మందిమి" అన్నాడు. తీరా వ్రాసి లెక్కపెడుతుంటే పది పేర్లు మాత్రమే పూరయ్యాయి ఇంకొకరి పేరేమైనట్టు? బాబూ, ఒక నప్పురుసు వదిలిపెట్టావు" అన్నాను. "పరవాలేదు. లెక్కకెక్కని వాళ్ళకు రాజభోజనాలు

ఏర్పాటు చెయ్యండి సాం. చాలు!" అంటూ విసుక్కున్నాడు. అన్నింటికన్నా చిత్రం. ఊళ్ళో ఏ యింట్లో శుభకార్యం జరుగుతున్నా వెళ్ళేది లేదు. తన కుటుంబానికొక ఆనవాయితి ఏర్పరిచాడు కోదండం, అక్కడ మంగళ వాయిద్యాలు మ్రోగుతున్నంతసేపూ. ఇక్కడ ఈ యింట్లో తలుపులు బిడాయించే వుంటాయి.

అంతవరకూ ద్వారబంధాని కటువైపున తచ్చాడుతూ వుండిపోయిన వ్యాను సిద్ధలింగం. జంకుతూనే లోపలికి వచ్చి "అయ్యగారూ! సారధి మేష్టార్ని పిలవమంటారా?" అన్నాడు.

"వద్దు" అన్నాను. ఆ మాట కాస్తా బిగ్గరగా అన్నానేమో సిద్ధలింగం ఉలిక్కిపడ్డాడు. బొట్టూ, కాటుకా పెట్టి పిలిచేదాకా వచ్చి సంజాయిషీ చెప్పుకోవడం తన ప్రతిష్ఠకు భంగకరమనుకుంటున్నాడేమో కుర్ర పంతులు! అసలి 'సారధి' అనే అతను ఉండేలు దెబ్బ తిన్న పిల్లకాకిలా ఇక్కడికి వచ్చి పడ్డాడు. వయసుకు మించిన హుందాతనం ఒకటి ఈ మనిషిలో! ఇందుకు కారణం బహుశా అతడు సంపాదించుకున్న డిగ్రీలో వుందేమోనని నా ఊహ. కాలేజీలో లెక్చరరు కావడానికి అవసరమైనంత చదువు చదువుకున్నప్పటికి ఉద్యోగావకాశాలకు ఏర్పడిన కక్కుర్తిని బట్టి, కన్సొలేషన్ ప్రయిజు బాపతుగా - స్టయిఫండరీ స్కీము క్రింద అతడీ బడికి పోసు చేయబడ్డాడు తానేమిటో. తన పనేమిటో ఎప్పుడూ ఏ యితర లోకాల్లోనో సంచరిస్తూ వున్నట్టుంటుంది అతడి వాలకం. కానీ యితడిలో యింతలావు తలబిరుసుతనం వుంటుందని మాత్రం అనుకోలేము. పెంవాలేము. బాగరు మోతు గుర్రానికి చింతబరికెల పూజ చేయడమెలాగో నాకు తెలుసు. ఇప్పుడింతకన్నా కోదండం కోపాన్ని తగ్గించడం ముఖ్యం. అందుకని "నువ్వెళ్ళి కోదండం ఏం చేస్తున్నాడో చూడవోయ్ సిద్ధలింగం! వచ్చి జెప్పి యిక్కడికి తీసుకురావడానికి ప్రయత్నించు" అన్నాను.

తలనొప్పి తగ్గడానికని ఓ కుర్రాణ్ణి పంపి యింటి దగ్గరినుంచి కాఫీ తెప్పించుకున్నాను. గ్లాసు ఖాళీ చేసేసరికి, సిద్ధలింగం తెచ్చిన వర్తమానం నా తలనొప్పిని ద్విగుణీకృతం చేసింది.

కోదండం కనిపించడం లేదండీ అయ్యగారూ! ఇంట్లో అడిగాను. బడి నుంచి వెళ్ళగానే సీతాపురానికి బస్సెక్కాడట! వాళ్ళమ్మ చెప్పింది...."

"సీతాపురమా! ఏదో స్వంత పనిమీద వెళ్ళి వుంటాడు లెమ్మనుకున్నాను. కానీ ఆ సంతృప్తి కూడా క్షణంలో సగంసేపు మాత్రమే!

"మరింక మనూరికి పోలీసు స్టేషనుండడం సీతాపురంలోనే గదండీ!"

నా గుండెలు జల్లుమన్నాయి. బడిలో అలజడిని గురించి పోలీసు స్టేషనులో ఫిర్యాదు-

నా బుర్ర గిర్రున తిరిగి పోసాగింది. కాగితంపైని అక్షరాలన్నీ నల్లగా అలుక్కుపోయినట్టున్నాయి. పాఠం చెప్పాలనిపించడంలేదు. కాని నా కాళ్ళు నన్ను అప్రయత్నంగా కోదండం యింటికే తీసుకెళ్ళాయి వీధి గుమ్మం దాటుకుని. నడవంతా నడిచి. హాల్లోకి అడుగుపెడుతూ. అమ్మా అని పిలిచాను. ప్రత్యుత్తరం వినిపించలేదు గాని


మీరు కనే కలలను నిజం చేసుకునేందుకు...

# సెంట్రల్ బ్యాంక్ స్వప్న యోజన

నెలసరి డిపాజిట్ ఎంతచేస్తారో అంతకు

2½ రెట్లు ఆర్జించండి.

| 60 నెలల వరకు ప్రతి నెలా మదుపు పెట్టండి | ఆతరువాత 35 నెలలపాటు ప్రతినెలా అందుకోండి |
|---|---|
| రూ. 10 | రూ. 25 |
| రూ. 100 | రూ. 250 |
| రూ. 500 | రూ. 1,250 |
| 36వ నెలలో మరింకా కొంత లభిస్తుంది. | |

ఇంకా వివరాలకు మీకు దగ్గరలో
శాఖకు వచ్చి కలవండి లేదా వ్రాయండి.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రజలకు అందుబాటులో
అనువైన బోట్లలోగల బ్యాంక్



భాగ్యమ్మ కనిపించింది. కోపిష్టి చిత్రకారుడు కసి తీర్చుకోడం కోసం గీచిన ఆడ బొమ్మలా భాగ్యమ్మ వంటింటి గుమ్మంలో నిలచి వుంది.

కొలిమిలో కాలి చల్లబడిన ఇనుములా కాయివాటు శరీరం భాగ్యమ్మది. మొగుడు పోయిన తర్వాత తల దువ్వుకోలేదేమో. తల మాయలమరాఠీ వేషగాడు వేసుకునే టోపాలా తయారైంది. కళ్ళు చింత నిప్పుల్లా మండుతున్నాయి. నిజం చెప్పొద్దు బుద్ధిమాలి ఆకలిగొని వున్న ఆడపులి దగ్గరికి వచ్చేశానేమోనన్న అనుమానంతో ఓ అడుగు వెనక్కి వేశాను.

"ఏమండీ పంతులుగారూ!" ఉరిమినట్టుగా ప్రారంభించింది. భాగ్యమ్మ. "గవర్నమెంటు డబ్బిస్తోందిగదా అని మీరు ముప్పూటలా మెక్కి కూచుంటే మాకు ఆక్షేపణ లేదు. కండలు బలిసి కొవ్వెక్కి, కళ్ళు కానరాక పిల్ల క్రిందులుగా నడిచినా మాకు పొయ్యేదేమీలేదు బాబూ! మాలాంటి నోరులేని వాళ్ళ ఉసురు పోసుకోడం న్యాయమేనా మీ ఖర్మాతంతా బిడ్డ కంటిపైన రెప్పవేసి వుంచే ఒట్టు. ఒళ్లు కాలిన పెనంలా పెట్టి పోయింది. ఒకటే కలవరింతలు. ఇంటిల్లిపాదికీ శివరాత్రి జాగారమే! ఎందుకండీ మేము ఎవరబ్బ సొత్తుకు వచ్చామండీ! మిమ్మల్ని నిలదీసి అడిగే వాళ్ళెవరూ లేరా! మీ అంతట మీరే దొరలైపోయారా! మీకు పట్టి పగ్గాలేవా! ఒసే. అమ్మీ తాయారూ. ఇక్కడిలా పంతుళ్ళు పసిపిల్లల్ని కొట్టుకు తింటున్నారని మీ అన్నయ్య అదెవరికో అర్జీ పెట్టాలన్నాడే బి. డి. వో. నా- డి ఇ. ఓ. నా. ఎవరే అతను!"

"డి. ఇ. ఓ." తడిక అవలినుంచి సవరించి చెప్పింది కూతురు.

"అఁ! ఆ మహానుభావుడికి మా మొర ఎలా వినిపించదో చూస్తాం. వచ్చేవాళ్ళెవరో రాని చెప్పేవాళ్ళేం చెప్పుకుంటారో చెప్పుకోని. ఇప్పుడా దంగులతో మీకేం మాటలండీ మాష్టారూ! అమ్మీ తాయారూ. అయ్యగారి వెళ్ళిపోగానే తలుపేసుకోవే!" వడిసెల రాయిలా భాగ్యమ్మ పెరట్లోకి వెళ్ళిపోయింది.

బిక్కచచ్చిపోయి నేను జీవచ్ఛవంలా బయటికి వచ్చేశాను

జడుసుకుంటే జ్వరం వస్తుందంటారు. భాగ్యమ్మతో బేటీ అయి యింటికి వెళ్ళిన తర్వాత నాకు నిజంగానే జ్వరం వచ్చినట్టు తోచింది. భోజనంచేసి పడుకున్నానేమో. మళ్ళీ లేవడానికి బుద్ధి పుట్టింది కాదు బడికి సెలవు చీటీ వ్రాసి పంపి, అలాగే మంచం పైన పడివుండి పోయాను.

ఈ రోజు గాకపోయినా రేపో. మరునాడో ఉన్నతాధికారులు బడిపైకి ఎప్పుడూకడం ఖాయం. ఎంక్వయిరీలు. ఛార్జిషీటు ఎక్స్‌ప్లనేషన్లు. సస్పెన్షనూ లేదా పనిష్మెంటులు ఇలాంటి తతంగమంతా అనుభవజ్ఞుడైన పరీ! తెలిసో, తెలియకో సారథి పూబిలో కాలుపెట్టేశాడు. గొంతు బంటి దాకా కూరుకుపోయాడు. చూస్తూ వూరుకుంటే బుడుంగున అందులో మునిగిపోతాడు. అవ్వే. అలా జరగడానికి వీల్లేదు. ఏలాగైనా అతడికొక అవకాశం యిచ్చి చూడడమే సబబు ...

ఈ నిర్ణయానికి రావడానికి కూడా నా స్వార్థమే కారణమని తెలిస్తే ఎవరైనా విస్తుపోతారు. ఆపదలో నేను గనుక యింకొకరిని ఆదుకుంటే-నా కాపద వచ్చినప్పుడు ఇంకొకళ్ళు (వీరిలో దేవుడుకూడా వున్నాడు) నన్ను ఆదుకుంటారన్నది నా నిశ్చితాభిప్రాయం.

చేసిన పనికి బెంబేలు పడిపోతూ సారథి తన గదిలో ఖిన్నుడై కూర్చుని వుంటాడని నేనాశించాను. అలాంటి దేమీ లేకపోయేసరికి నాకు కొంత ఆశ్చర్యమే. ఆశాభంగమే కలగక తప్పిందికాదు. బ్రహ్మచారి కొంపగదా, నానా కంగాళీగా వుంటుందనుకుంటే. ఆ యిల్లెంత నీటుగావుంది. చెత్తలేదు మురికిలేదు. బూజులేదు. లేనివి లేకపోగా ఉండవలసినవన్నీ ఎక్కడివక్కడ పదిలంగా వున్నాయి. అలమరా నిండుకూ పుస్తకాలు. ఓ మూలగా ఆయిల్ స్టవ్వు. చెక్క బీరువాలో వంట చేసుకోడానికి కావలసిన పాత్రలు.వస్తువులు హాలుకు మధ్యగా గోడవార ఓ టేబిలు. కుర్చీ. చదువుకోడానికి వీలుగా టేబులు దెక్కి వ్రేలాడుతున్న దీపం. బుద్ధిగా కుర్చీలో కూర్చుని తాండో పుస్తకమే చదువుకుంటున్నాడు.

"రండి మేష్టరుగారూ! మీరా! నేనింకా ఎవరో అనుకున్నానండి, కూచోండి" అంటూ లేచి, కుర్చీని నాకిచ్చేస్తూ, తాను వెళ్ళి ఎదురుగా ట్రంకు పెట్టెపైన కూర్చున్నాడు.

అంతలోనే ఏదో జ్ఞప్తికి వచ్చినట్టు—

"రాకరాక నా విడిదికొచ్చేశారు. పాలు కొంచెం మిగిలి వుంది. కాఫీ చేసి ఇమ్మంటారా!" అన్నాడు.

రోము నగరం కాలిపోతుంటే ఫిడేలు వాయిస్తూ కూచున్న నీరోలా సారథి చెక్కు చెదరకుండా వుండడం నా మట్టుకు నాకు పెద్దాశ్చర్యంగానే వుంది. ఇతడు గుండెలు తీసిన బంటా! లేక వట్టి అమాయకుడా!

"పోనీ. పాలే తీసుకోండి" అంటూ పైకి లేవబోయాడు సారథి.

నాకొక వైపున ఒళ్ళు మండిపోతూవుంది. "వద్దు లేవోయ్ సారధీ! నువ్వు కూచో. నాకిప్పుడు నీ ఆతిథ్యాలేమీ అవసరంలేదు. సూటిగా నేను చెప్పవలసిందేదో చెప్పనివ్వు ముందుగా నువ్వొక లీవు అప్లికేషన్ వ్రాసి నా చేతికివ్వు. అయిదు రోజులకు పెడితే అటూ యిటూ శని ఆదివారాలు కలిసి నువ్వు ఏడెనిమిది రోజులదాకా సెలవు "అవైల్" చేసుకోవచ్చు..."

"సెలవా! నాకా! అవ్వే, అనవసరంగా సెలవు పెట్టడమెందుకండీ!"

ముసుగులో గుద్దులాటకు పూర్తిగా స్వస్తిచెప్పి - "ఎందుకంటే. తెల్లవారేటప్పటికి యిక్కడుండడం నీకు శ్రేయస్కరం కాదుగనుక!" అంటూ తేల్చి చెప్పేశాను.

ఎదుకండీ మేష్టరుగారూ!మీరెందుకలా అనుకుంటున్నారు!" నవ్వుతూ ప్రశ్నిస్తున్నాడు సారధి.

"అబ్బాయీ సారధీ! మనమెక్కడున్నామన్న విషయం నీకైతే తెలియకపోవచ్చు. ఇది ప్రపంచం ఇక్కడ నువ్వు చేసేపని ఇతరులచేత గమనించబడడం లేదనీ, అందరి ఎంచి చెడ్డలు ఎప్పటికప్పుడు బేరీజు వేయబడవనీ. అందుకు ప్రతిఫలం ఒడ్డీ వారడితోసహా గిట్టుబాటు కాదని నువ్వనుకున్నట్టయితే అది శుద్ధ పొరబాటు. నిన్ననో, మొన్ననో నువ్వొక కుర్రాణ్ణి వేళ్ళు తెగిపోయేటట్టుగా కొట్టావు. దానిపైన పోలీసులకు రిపోర్టు వెళ్ళింది. రేపో మాపో విద్యాశాఖ వాళ్ళకు పిటీషన్ అందుతుంది. ఇదేం అలాటప్పా వ్యవహారం కాదు. నేను నీకు శ్రేయోభిలాషిని గనుక ముందుగానే హెచ్చరిస్తున్నాను."

ఈ చోక్రా కుర్రాడు సారధి నా అమాయకత్వాన్ని చూసి జాలిపడుతున్నట్టుగా. పడి చేయని చిరునవ్వు దొంతరల్ని వెదజల్లుతున్నాడు.

దయ్యంతో ముఖాముఖిగా ఇంటర్వ్యూ జరుపుతున్నట్టుగా దిగాలుపడిపోయి నేను చేష్టలు మాని విగ్రహంలా కూర్చుండిపోయాను.

అందాకా గోడకు చేరగిలబడి వున్నవాడు సర్దుకుని నిటారుగా కూచుంటూ అడిగాడు సారధి. "మేష్టరుగారూ! ఆ దెబ్బ నేను కొట్టలేదని చెబితే మీరు నమ్మగలరా!"

"దాఖలా కనిపిస్తుంటే నమ్మకుండా ఏం చేయమంటావయ్యా బాబూ!" అల

ఒంపడం మాత్రమే నా వంతయింది.

"దెబ్బను గురించి తరువాత చెబుతాను, మొదటి భాగ్యమ్మను గురించి కొంచెం చెప్పాలి....'

తాతకు దగ్గులు నేర్పించాలని చూస్తున్నందుకు నాకు పట్టరానంత కోపం వచ్చింది." భాగ్యమ్మను గురించి నువ్వు నాకు చెప్పడమేమిటోయ్ సారధి తల్లి పుట్టినిల్లు మేనమామకు తెలియకపోతే గదా!

"భాగ్యమ్మ కొత్త భర్త వుండేవాడు భాగ్యమును పెళ్ళాడడం అతడు చేసిన నేరం గంపెడు పిల్లల్ని కనడం భాగ్యమ్మ చేసిన నేరం. ఎలాగైనా లోకంలో బ్రతికి పోవాలన్నది ఆ పిల్లలు చేస్తున్న నేరం పెద్దబ్బాయి కోదండమున్నాడే, వాడు ప్రతిరోజూ టౌనుకు వెళ్ళి ఏ సర్లు అమ్ముకొని సాగాక ఆ యింట్లో పూటగడవదు. రెండో బిడ్డ తాయారు. ఆ అమ్మాయికి పెళ్ళయివుంటే ఈ పాటికి నలుగురు బిడ్డల తల్లై వుండేది. ఇలా చెప్పుకుపోతే చాలా పెద్ద లిస్టే వుంది. అంతేనా, యింకా ఏమైనా వుందా నువ్వు భాగ్యమ్మను గురించి చెప్పగలిగింది?"

"అరటిపండు ఒలిచి చేతిలో పెట్టేసినట్టు మీరింత స్పష్టంగా చెప్పేశాక నాకింక ఏం మిగిలి వుంటుందండీ మేష్టరుగారూ! లేకుంటే ఇంటితో నాకున్న కొద్దిపాటి అనుబంధాన్ని గురించి చెప్పుకోవాలి. ఈ వూరికి వచ్చిన కొత్తలో నేను భాగ్యమ్మ ఇంట్లో వీధి వైపు గదిలో వుండేవాణ్ణి. ఆరు నెలలు గడవకముందే నేనే వేరే చోటు వెతుక్కోవలసి వచ్చింది. అదీ విషయం. పేచీ పని మాత్రం కాదు. పదో పరకో పాతికో ఎక్కువగా యిస్తే ముప్పైమని నిర్ణయం వుంటుంది గనుక. జీతం రాగానే చెల్లించుకోవచ్చు అలా కాకుండా రెండుగా మూడుగా, అయిదుగా పదిగా నెల పొడుగునా ఇచ్చుకోవాలంటే ఎవరికైనా యిబ్బందే. అందులోనూ స్వల్ప జీతగాణ్ణి గదా. అది నా తాహతుకు మించిన వ్యవహారమైపోయింది. నేనక్కడి నుంచి వచ్చేశాక, ఆ గదిలో చేరే వాళ్ళెవరూ లేకపోవడాన భాగ్యమ్మకు రావలిసిన ఆ డబ్బులు రాకుండాపోయాయి. తిరిగి యిచ్చుకోవలసిన అవసరం లేకుండా అప్పులు దొరికే అవకాశాలూ లేకుండాపోయాయి. అందుకని భాగ్యమ్మకు నా పైన కోపం వుండడం న్యాయమే! కాదని నేను చెప్పను .."

"మరైతే ఆ కక్షను మనసులో పెట్టుకుని వాళ్ళిలా నీపై కొమ్ముకున్నారని చెబుతూ నిన్ను నువ్వు సమర్థించుకోజూస్తే ఎలాగయ్యా సారథీ? పోనీ, అలాగే అనుకుందాం. నీ మట్టుకు నువ్వు చేసిన పనేమిటి? ప్రేమ్న తెగిపోయి వుండాల్సిన ఆ దెబ్బను గురించి సంజాయిషీ యిచ్చుకుంటావెయ్యా నువ్వు?" వీలయినంత కర్కశంగానే ప్రశ్నించి, అతడిపైకి రూక్షవీక్షణాలు గుప్పిస్తూ కూర్చున్నాను.

"వాడంత మేష్టరుగారూ ఒక్కొక్కప్పుడు కల్పనకంటె వాస్తవమే చిత్రంగా వుంటుందనుకోవటం బహుశా ఇలాంటి విషయాలను గురించే కావచ్చు. ఆ క్లాసులో అదే చక్రిగాడు జానెడు పొడుగు షరాయి పైన పొట్టంతా కనబడే పొట్టి షర్టు తొడుక్కుని మామూలుగా రెండో గంట కొట్టిన తర్వాత బడికొస్తాడు. ఒరే చక్రిగా, రా, నా ప్రక్కన కూచో అని పలకరించే సహవిద్యార్థి వుండడు. మనిషికీ, మనిషికీ తేడా వుండకూడదని, వివక్షణ చూపడం నేరమని మానవుడు గ్రహించి చాలకాలమైంది. కానీ ఏ కారణం వల్లనో తెల్లటి బట్టపైన దట్టమైన మసి మరకలా క్లాసులో చక్రిగాడొక్కడు మాత్రం ప్రత్యేకంగా కనిపిస్తాడు. పదిమంది పిల్లలు కలిసి జట్టుగా ఆడుకుంటూ వుంటే దూరంగా నిలబడి బిక్కుబిక్కుమంటూ చూడ్డమే వాడు చేయగలిగింది. నాదని దగ్గరికి ... కొడతారు. ఒకడు క్రాసు ఏదో తాయిలం తింటుంటాడు. ఇంకొకడు బొమ్మల పుస్తకం చూస్తుంటాడు. మరొకడు గాలిపటం ఎగురవేస్తుంటాడు. ఏ ఆనందంలోనూ తనకు వాటా లేదని తెలిసేసరికి వాడికి ఏడుపొస్తుంది. కోపం వస్తుంది. కోపాన్ని వెలిబుచ్చే ఉపాయం లేకపోతే ఏడిచే ఓపికైనా లేకపోతే వాడి భావావేశాలన్నీ ఏమౌతాయి? వాటిపైకి తిరగబడతాయి. ఆ ప్రక్షోభంలో వాడు తన పొడుగాటి గోళ్ళతో తన శరీరాన్నే గిచ్చుకుంటాడు. తన ముఖాన్నే రక్కుకుంటాడు..."

శారీరకంగానే గదు, మానసికంగా కూడా చైతన్యం లుప్తమైపోయిన ఆ స్థితిలో నేను సారధి వైపు తెల్లబోయి చూస్తూ వుండిపోయాను.

ఒక నిముషం తర్వాత అతడు పూర్తి చేశాడు

"చుట్టూరా ఎంతటి నిస్సహాయ పరిస్థితులు క్రమ్ముకుని వున్నా వాడికీ వయసు పెరుగుతోందిగదా! పెరిగే వయసుతో పాటుగా వాడు విధించుకునే ఆ హింసలో సైతం మోతాదు హెచ్చుతూ వుండొచ్చునని నా అనుమానం."

ఊరంతా నిద్రపోయిన ఆ నిశిరాత్రి వేళ మా యిద్దరి మధ్య చాలా సేపటి వరకు మౌనమే నెలకొని వుండిపోయింది.

* * *

యథాతథంగా నేను సారథి మాటల్ని నమ్మేశానని చెప్పడానికి వీల్లేదు. కానీ ఎన్ని రోజులు గడిచినా పోలీసులకు రిపోర్టు అందినట్టుగాని, డి.ఇ.ఓ.గారికి పిటీషన్ చేరినట్టుగానీ తెలియకపోవడంతో అతడి వాదంలో నిజం లేకపోలేదనిపించింది. ఇంతలో గాయం మానిపోయి. చక్రిగాడు కూడా బడికి రావడం ప్రారంభించాడు. చేజారిపోయిన ఛాన్సు మళ్ళీ దొరికినట్టై, చక్రిని నా గదిలోకి పిలిపించాను. బెదురుతూ బెదురుతూ వచ్చాడు. బెత్తం చేతికి తీసుకుని జడిపించేసరికి నిజం బయటపెట్టేశాడు.

మునసబుగారు హైద్రాబాదుకు వెళ్ళి తిరిగివస్తూ ఆరు పెనాలున్న ప్లాస్టిక్కు పెట్టెను తెచ్చారు. అందులో ఒకటి తనకిమ్మన్నాడు చక్రిగాడు. 'పోరా, పో' అన్నాడు మునసబుగారి అబ్బాయి. 'నువ్వేం చెబితే అది చేస్తా'నన్నాడు చక్రిగాడు. "అయితే చేతిని బండపైన పెట్టి పలకతో బలంగా మోదుకోమన్నాడు మునసబుగారి అబ్బాయి.

కొత్త పెన్ దొరుకుతుందేమోనన్న అడియాసతో అంత పని చేశాడు చక్రిగాడు. ఎతత్ఫలితమే ఈ గాయం!

సందర్భానికి అతికిపోయినట్టుంది గదా అని ఆ అబద్ధం ద్వారా సారథి కొంచెం బ్లాక్ మెయిల్ చేసే ప్రయత్నం మాత్రం జరిగింది. అంతకు మించి భాగ్యమ్మకైనా తన కొడుకుపైన నమ్మకం వున్నట్టు లేదు.

"నేను కొట్టుకున్నానని చెబితే మా అమ్మ కొడుతుంది సార్, అందుకని ... అందుకని "మళ్ళీ నేనుకూడా కొడతానేమో" నని బోరున ఏడవ సాగాడు చక్రిగాడు. ★

